## బీఈ పరీక్ష ఫీజు స్వీకరణ గడువు పొడిగింపు

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 30: ఓయూ పరిధిలోని అన్ని బీఈ కోర్సుల పరీక్షల ఫీజు స్వీకరణ గడువు పొడిగించినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఈ (ఏఐసీటీఈ), బీఈ (సీబీసీఎస్), బీఈ (నాన్‌సీబీసీఎస్) కోర్సుల మెయిన్, బ్యాక్‌లాగ్, సప్లమెంటరీ పరీక్ష ఫీజును వచ్చే నెల 3వ తేదీ లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని పేర్కొన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

## సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించండి



జడ్సీ రవికిరణ్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ హేమ

సికింద్రాబాద్, డిసెంబర్ 30: సీతాఫల్‌మండి డివిజన్‌లో పెండింగ్ సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని కార్పొరేటర్ హేమ జీహెచ్‌ఎంసీ సికింద్రాబాద్ సర్కిల్ జోనల్ కమిషనర్ రవికిరణ్‌కు వినతిపత్రం అందజేశారు. డివిజన్‌లోని జరుగుతున్న అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయాలని, నూతన పనులను త్వరగా మంజూరు అయ్యేలా చూడాలని జోనల్ కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో జరుగుతున్న సీసీరోడ్ల నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని కోరగా, ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారని ఆమె పేర్కొన్నారు.

# ప్రతిఇంటా సుఖసంతోషాలు నిండాలి

**• సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్**

బేగంపేట్, డిసెంబర్ 30: నూతన సంవత్సరంలో ప్రతి ఇంటా సుఖసంతోషాలు నింపాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో జీవించాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆకాంక్షించారు. సోమవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన కార్యాలయం వద్ద లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్, పద్మారావునగర్ బీఆర్‌ఎస్ నాయకులు మహేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు వెంకటేషన్‌రాజు, శైలేందర్, రమణ, మహేందర్ గౌడ్, అశోక్‌రెడ్డి, వినోద్, ముక్కా శ్రీనివాస్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..


కాలనీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. సోమవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన సనత్‌నగర్ డివిజన్ ఉదయ్‌నగర్‌కాలనీ కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కాలనీలో సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నూతన అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డితో పాటు కమిటీ సభ్యులు, బీఆర్‌ఎస్ సనత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కొలన్ లక్ష్మి, బాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసిన ఉదయ్‌నగర్ కాలనీ కమిటీ సభ్యులు


నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

## గంగపుత్రుల సంక్షేమానికి కృషి

**• సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్**


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్, సంఘం నాయకులు

సికింద్రాబాద్, డిసెంబర్ 30: గంగపుత్రుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నామని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సీతాఫల్‌మండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం బౌద్ధనగర్ గంగపుత్ర సంఘం నూతన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ బీసీల ప్రయోజనాల పరిరక్షణకు పాటు పడుతున్నామని తెలిపారు. సంఘం అధ్యక్షుడు డాక్టర్ దేశబోయిన రఘు, గౌరవాధ్యక్షులు కర్మకొండ సత్యనారాయణ, చల్లూరి సంజీవ్‌కుమార్, సంఘం ప్రతినిధులు పూస రాజ్‌కుమార్, మద్దెర్ల కిరణ్, విశాల్, వంగల సుధాకర్, సదానంద్, కంటే సంపత్, వివేకానంద్, సునీల్‌కుమార్, నేతలు కంది నారాయణ, కైరంకొండ యాదగిరి తదితరులు పాల్గొన్నారు. ధ్రువీకరణ

## 3 నుంచి అంతర్జాతీయ తెలుగు మహాసభలు

తెలుగు యూనివర్సిటీ, డిసెంబర్ 30 : ప్రపంచ తెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో 12వ ద్వైవార్షిక అంతర్జాతీయ తెలుగు మహాసభలను జనవరి 3, 4, 5 తేదీల లో నగరంలోని నోవాటెల్ కన్వెన్షన్(హెచ్‌ఐసీసీ)లో నిర్వహిస్తున్నామని సమాఖ్య అధ్యక్షురాలు డాక్టర్ వి.ఎల్. ఇందిరాదత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పలు దేశాల తెలుగు ప్రజలను నగరం వేదికగా జరగనున్న అంతర్జాతీయ తెలుగు మహాసభల్లో భాగస్వామ్యులను చేసే లక్ష్యంతో మూడు రోజుల పాటు వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. సభలను ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబునాయుడు ప్రారంభిస్తారని తెలిపారు. రెండో రోజు కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి, తెలంగాణ మంత్రి సీతక్క పాల్గొంటారని వెల్లడించారు.

## లలితా వల్లరి కవితా సంపుటి ఆవిష్కరణ


కవితా సంపుటిని ఆవిష్కరించిన బైస దేవదాసు, వంశీ రామరాజు

ముషీరాబాద్, డిసెంబర్ 30: వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా నిర్వహణలో 'నెల నెలా తెలుగు వెన్నెల' కార్యక్రమంలో భాగంగా సోమవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో రచయిత్రి డాక్టర్ వెంకట మాధవీలత రచించిన లలితా వల్లరి కవితా సంపుటి సభ జరిగింది. కార్యక్రమంలో నేటి నిజం సంపాదకుడు బైస దేవదాసు ముఖ్యఅతిథిగా పాల్గొని లలితా వల్లరి కవితా సంపుటిని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎంతో తపన ఉంటేనే మంచి సాహిత్యం వెలువడుతుందని అన్నారు. దేశాంతరాన ఉన్నప్పటికీ మాధవీ లత తెలుగు అక్షరంపై ప్రేమ, తపనతో చక్కటి కవిత్వం రాశారని కొనియాడారు. వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ తెన్నేటి సుధాదేవి, బూరుగుపల్లి వ్యాసకృష్ణ, శామీర్ జానకి, జ్యోతి, శ్రీనివాస్, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## వాయిదా పడిన పరీక్షల తేదీలు ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 30: ఓయూ పరిధిలో వాయిదా పడిన వివిధ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి చెందిన నేపథ్యంలో ఈనెల 27న రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో ఆ రోజు జరగాల్సిన అన్ని పరీక్షలను అధికారులు వాయిదా వేశారు. బీఏ, బీబీఏ, బీఎస్సీ, బీఎస్సీ ఆనర్స్ మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షను వచ్చే నెల 2న, ఎంబీఏ వన్‌టైం చాన్స్ పరీక్షను వచ్చే నెల 3న, మాస్టర్స్ డిగ్రీ ఇన్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ (ఎండీహెచ్‌ఎం) పరీక్షను తిరిగి వచ్చే నెల 6న నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్షా సమయం, పరీక్ష కేంద్రాల్లో ఎటువంటి మార్పు ఉండబోదని స్పష్టం చేశారు. పూర్తి వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవాలని తెలిపారు.

## ఘనంగా ఎస్‌ఎఫ్‌ఐ ఆవిర్భావ వేడుకలు



ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 30: ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఎస్‌ఎఫ్‌ఐ 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ ఎల్ మూర్తి మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత పూర్తిగా విద్యారంగాన్ని ధ్వంసం చేసి విద్యను కాషాయీకరణ చేసేల ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వర్సిటీలను కేంద్రం మూసివేసేందుకు కుట్ర చేస్తోందని మండిపడ్డారు. అందరికీ విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పించాలి, విద్యారంగానికి కేంద్ర బడ్జెట్‌లో పది శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యలో మతతత్వ భావాలను జొప్పించవద్దని కోరారు. విద్య వ్యాపారీకరణను తక్షణమే నిలిపివేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ ఓయూ కార్యదర్శి రవినాయక్, నాయకులు ఉదయ్ కుమార్, కృష్ణ, పవన్‌కళ్యాణ్, శ్రీను, మల్సూర్, అజయ్, క్రాంతి, విష్ణు పాల్గొన్నారు.

## ప్రోత్సాహకాలు బాధ్యతలను పెంచుతాయి..


అవార్డులు అందుకున్న వాసవి క్లబ్బుల ప్రతినిధులు

అమీర్‌పేట్, డిసెంబర్ 30: సామాజిక బాధ్యతలు చేపట్టడంలో ఆర్యవైశ్యులు అందరికంటే ముందున్నారని వాసవి క్లబ్ అమీర్‌పేట్ వ్యవస్థాపక అధ్యక్షుడు సింగారపు శ్రీనివాస్‌గుప్తా అన్నారు. సమాజంలో వాసవి క్లబ్‌లు సేవకు మారు పేరుగా మారుతున్నాయని పేర్కొన్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ (వీ105ఏ) పరిధిలోని 90 క్లబ్‌లు తాము చేపడుతున్న సేవా కార్యక్రమాలను పరిగణలోకి తీసుకొని ఉత్తమ సేవలందించిన క్లబ్‌లను విన్నర్లు, రన్నర్లుగా ఎంపిక చేశారు. విజేతలకు వెండి నాణెంతో పాటు జ్ఞాపికను, రన్నర్లకు జ్ఞాపికలను అందజేశారు. అతిథులుగా సినీ నిర్మాత తుమలపల్లి రామసత్యనారాయణ, వాసవి డిస్ట్రిక్ట్ గవర్నర్లు కొత్త వెంకటేశ్వర్లు, భానూరి నర్సింహులు విచ్చేశారు. కార్యక్రమంలో మాజీ గవర్నర్లు మాశెట్టి ఉపేందర్, చందా శ్రీధర్, ప్రకాశ్, ప్రాజెక్ట్ చైర్మన్ ఆర్.ఉదయ్‌కిరణ్, వాసవి క్లబ్ అమీర్‌పేట్ అధ్యక్షుడు అమర్‌నాథ్, ఉపాధ్యక్షుడు బాలాజీ, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలను నిర్వహించాలి


బోర్డు సీఈఓ మధుకర్‌నాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న జేఏసీ సభ్యులు

మారేడ్‌పల్లి, డిసెంబర్ 30: ఐదేళ్లుగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు జరగకపోవడంతో జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) సభ్యులు తెలుకుంట సతీష్ గుప్తా ఆధ్వర్యంలో బోర్డు అధ్యక్షుడు బ్రిగేడియర్ ఎన్వీఎస్ నంజుండేశ్వర, బోర్డు సీఈఓ మధుకర్‌నాయక్‌ను కలిసి వెంటనే ఎన్నికలను నిర్వహించాలని వినతిపత్రం అందజేశారు. బోర్డు ఎన్నికలు చివరి సారిగా 2015 జనవరి 11న నిర్వహించారని, అప్పటి నుంచి ఎన్నికలు జరగపోవడం పౌరుల ప్రాతినిధ్య హక్కును కాలరాసినట్టేనని జేఏసీ సభ్యులు అభిప్రాయపడ్డారు. సతీశ్‌గుప్తా మాట్లాడుతూ ఎన్నికలు జరుపకపోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీస్తుందని వ్యాఖ్యానించారు. కంటోన్మెంట్‌లో బోర్డు సభ్యుల ప్రాతినిధ్యం లేకుండా అభివృద్ధి కార్యాక్రమాలు ఎలా జరుగుతాయని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని ఎన్నికలను నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ బోర్డు ఉపాధ్యాక్షుడు జయప్రకాశ్, శ్యాంసన్‌రాజు, బీఎన్ శ్రీనివాస్, బొట్టు ప్రభాకర్, సరిత, ఎండీ యాసిన్ ఉత్తరయ్య తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌ఎంపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి


విలేకరులతో మాట్లాడుతున్న ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 30: తుక్కుగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములుపై దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని దక్షిణాది జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. అకారణంగా దళితుడైన రాములుపై దాడికి పాల్పడిన అయ్యప్ప స్వాములను వదలకూడదని అన్నారు. తార్నాకలోని తన కార్యాలయంలో సోమవారం వినోద్‌కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటువంటి ఘటనల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని సూచించారు. అప్పుడే ఘటనలు పునరావృతం కావని అభిప్రాయపడ్డారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.


## పౌరహక్కులపై అవగాహన సదస్సు




అమీర్‌పేట్, డిసెంబర్ 30 : పౌరహక్కుల అవగాహన సదస్సు సోమవారం బుద్ధనగర్‌లో జరిగింది. పౌరహక్కుల విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు అనంతరెడ్డి, పుష్పలత ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో బస్తీ వాసులకు పౌరహక్కులపై అవగాహన కల్పించారు. హక్కుల వినియోగంలో ఎటువంటి సహాయ సహకారాలు ప్రభుత్వం తరపున అందుబాటులో ఉన్నాయనే అంశాలపై బస్తీ వాసులకు డిప్యూటీ తహసీల్దార్ మాధవి అవగాహన కల్పించారు.

సదస్సులో దళిత సంఘం నాయకులు గొలుసుల సత్యనారాయణ, వాసవి క్లబ్ సభ్యులు కటకం భాస్కర్‌తో పాటు వివిధ పక్షాల నాయకులు ఎస్‌ఎస్ రావు, గుడిగె శ్రీనివాస్‌యాదవ్, బుద్ధనగర్ బస్తీ అధ్యక్షుడు బాజిబాబా, దళిత సంఘం ప్రతినిధులు గోసు శ్రీనివాస్, గడ్డం బాబురావు, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పలుచోట్ల అన్నదానాలు


బొల్లారం : లాల్ బజార్ మహంకాళి ఆలయ ప్రాంగణంలో

బొల్లారం, డిసెంబర్ 30: లాల్ బజార్ మహంకాళి ఆలయ ప్రాంగణంలో అమావాస్య పురస్కరించుకొని బీఆర్‌ఎస్ నాయకురాలు బోర్డు మాజీ సభ్యురాలు భాగ్యశ్రీ శ్యామ్‌కుమార్ అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు రాజిరెడ్డి,యశ్వంత్‌కుమార్, రుక్మయ్య, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

### ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..

చిక్కడపల్లి : ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం కార్మిక శాఖ కార్యాలయం సమీపంలో అన్నదానం నిర్వహించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చేపూరి లక్ష్మణ్‌గుప్తా మాట్లాడుతూ సామాజిక సేవలో భాగస్వాములు కావాలని అన్నారు. అన్నదాన దాతలు ప్రొద్దుటూరు నరసింహారావు, సహదాత వీఎస్ నాగరాజు, సంఘం ప్రధాన కార్యదర్శి పల్లెర్ల రమేశ్, కోశాధికారి తొడుపునూరి రవీందర్‌గుప్తా, ఐపీపీ సింగారపు రమేశ్‌గుప్తా, బాలచందర్, శ్రీనాథ్, శ్రీనివాస్ గుప్తా, కేవీవీ ప్రసాద్, శంకర్, వెంకటసుబ్బయ్య, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


అన్నదానంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చేపూరి లక్ష్మణ్ గుప్తా, తదితరులు

### అమావాస్యను పురస్కరించుకొని..

సికింద్రాబాద్: అమావాస్య సందర్భంగా వారాసిగూడ చౌరస్తాలో ఆర్య వైశ్యులు అన్నదానం చేశారు. వారాసిగూడ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం నిర్వహించిన అన్నదానంలో నాయకులు మేకల సారంగపాణి, అంబాల రాజేశ్వర్‌రావు, వారాసిగూడ ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.


అన్నదానం ప్రారంభిస్తున్న నాయకులు సారంగపాణి, రాజేశ్వర్‌రావు తదితరులు

## 'క్రైస్తవులకు రక్షణ కల్పించండి'

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 30: నూతన సంవత్సరం సందర్భంగా నగరంలోని పలు చోట్లలో ఉన్న చర్చిల్లో ప్రార్థనలు చేసుకునే క్రైస్తవులకు తగిన రక్షణ కల్పించాలని గ్లోబల్ అలైన్స్ ఆఫ్ క్రిస్టియన్ లీడర్స్ (జీఏసీఎల్) చైర్మన్ జి.డేవిడ్ శాంతా రాజ్ కోరారు. రాష్ట్ర డీజీపీ జితేందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం డేవిడ్ మాట్లాడుతూ.. ప్రార్థనలు ముగిసిన అనంతరం తిరుగు ప్రయాణంలో వారికి అల్లరి మూకలు, మందుబాబుల నుంచి అసౌకర్యం కలుగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. దీనికి డీజీపీ సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జీఏసీఎల్ ప్రతినిధులు సీఏ డానియల్, ఆడమ్స్, రాజేంద్ర బాబు, చిట్టిబాబు, సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

ముషీరాబాద్, డిసెంబర్ 30: టీజీఎస్‌పీడీసీఎల్ ఆజామాబాద్ డివిజన్ 11కేవీ నారాయణగూడ, చిక్కడపల్లి, గాంధీ కుటీర్, కేశవ్ మెమోరియల్ ఫీడర్ల పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతు కారణంగా మంగళవారం (నేడు) విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆజామాబాద్ డివిజన్ ఏడీఈ జి.నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 నుంచి 1.30 గంట వరకు నారాయణగూడ, చిక్కడపల్లి ఫీడర్ పరిధిలోని గౌరమ్మగల్లీ, సూర్యనగర్, నెహ్రూనగర్, బాగ్‌లింగంపల్లి, ఈడబ్ల్యూఎస్ క్వార్టర్స్, అరోరా డిగ్రీ కాలేజ్, చిక్కడపల్లి, ఉమాగార్డెన్, వెంకటేశ్వరస్వామి టెంపుల్, బావర్చి హోటల్, ఓడియన్ థియేటర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు గాంధీ కుటీర్ ఫీడర్ల పరిధిలోని విఠల్‌వాడి, గాంధీ కుటీర్, శివాల యం టెంపుల్, నారాయణ కాలేజీ, ఎయిర్ బస్సు అపార్టుమెంట్, బీఎస్‌ఎన్‌ఎల్ ఆఫీస్, హిమాయత్‌నగర్ పెట్రోల్‌బంక్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.

మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కేశవ్‌మెమోరియల్ ఫీడర్ పరిధిలోని నారాయణగూడ, జీహెచ్‌ఎంసీ మార్కెట్, కేశవ్ మెమోరియల్ గల్లీ, మేల్కోటే పార్కు, బీజేఆర్ కాలేజీ, శాంతి థియేటర్, సర్వే ఆఫ్ ఇండియా ఆఫీసు, దీపక్ థియేటర్ పరిసరాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారు.

## యాదాద్రిలో దివ్యాంగులకు ఆసుపత్రి నిర్మించాలి

**• దివ్యాంగుల నెట్‌వర్క్ అధ్యక్షుడు నల్గొండ శ్రీనివాసులు**



రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రతినిధులు

అమీర్‌పేట్, డిసెంబర్ 30: దివ్యాంగులకు అవసరమైన చికిత్సల నిమిత్తం తిరుపతిలో ఉన్న బర్డ్ దవాఖన తరహాలో యాదాద్రిలో అన్ని వసతులతో కూడిన వైద్యశాల నిర్మించాలని దివ్యాంగుల నెట్‌వర్క్ అధ్యక్షుడు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. వికలాంగుల నెట్‌వర్క్ ఆధ్వర్యంలో సోమవారం బేగంపేట్‌లోని హోటల్ హరిత ప్లాజాలో దివ్యాంగుల రాష్ట్ర స్థాయి సంఘాల ప్రతినిధుల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. రాజ్యసభ మాజీ సభ్యుడు రాపోలు ఆనంద్ భాస్కర్, హైకోర్టు న్యాయవాది రాపోలు భాస్కర్, డాక్టర్ విజయ్‌భాస్కర్ అతిథులుగా హాజరై దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామంటూ ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు జరిగేలా చూడాలని, స్థానిక సంస్థల్లో దివ్యాంగులకు రిజర్వేషన్లు కల్పించాలని, యాదాద్రిలో దివ్యాంగుల కోసం తిరుపతిలో ఉన్న బర్డ్ ఆసుపత్రి తరహాలో కొత్త ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టాలని ముఖ్యఅతిథులకు తమ తీర్మానాల ప్రతులను అందజేశారు. దివ్యాంగుల కోసం పని చేస్తున్న సంఘాలన్నీ ఏకతాటిపైకి వచ్చి తమ న్యాయమైన హక్కుల సాధనకు నడుం బిగించాలన్నారు. సమావేశంలో పాల్గొన్న మాజీ ఎంపీ రాపోలు ఆనంద్ భాస్కర్ మాట్లాడుతూ దివ్యాంగుల నెట్‌వర్క్ రౌండ్ టేబుల్ సమావేశంలో చర్చించిన అన్ని అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళతానని తెలిపారు.


## ప్రొఫెసర్ శ్రీరాములుకు ప్రతిష్టాత్మక అవార్డు


ప్రొ. శ్రీరాములును అభినందిస్తున్న ఓయూ అధికారులు

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 30: ఓయూ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం సీనియర్ ప్రొఫెసర్, ఫ్యాకల్టీ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్ ప్రొఫెసర్ శ్రీరాములుకు ప్రతిష్టాత్మక అవార్డు వరించింది. విద్యారంగంలో నిరుపమాన సేవలందించినందుకుగాను ద గ్లోబల్ పవర్ లీడర్ అవార్డు-2024ను ఆయనకు అందజేశారు. ద మాల్కమ్ మెక్‌డోనాల్డ్ అకాడమీ, వరల్డ్ కన్సల్టింగ్ అండ్ రీసర్చ్ కార్పొరేషన్ ఇంటర్నేషనల్ సంయుక్తంగా ఈ అవార్డును ప్రకటించాయి. సిడ్నీలోని ఐకానిక్ న్యూ సౌత్ వేల్స్ పార్లమెంట్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన అవార్డును ఇటీవల స్వీకరించారు. గతంలో ఆయన కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపాల్, పీజీఆర్‌ఆర్‌సీడీఈ జాయింట్ డైరెక్టర్, ఓయూ చీఫ్ వార్డెన్, ఓయూ కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్(సీడీసీ) డైరెక్టర్,మేనేజ్‌మెంట్ విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ బాధ్యతలు నిర్వర్తించారు. అవార్డు స్వీకరించి తిరిగి వచ్చిన ప్రొఫెసర్ శ్రీరాములును ఓయూ అధికారులు అభినందించారు. ప్రపంచవ్యాప్తంగా ఓయూ కీర్తి ప్రతిష్టలను చాటిచెప్పారని ఆయన ప్రశంసించారు.

కార్యక్రమంలో వీసీ ప్రొఫెసర్ కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేశ్‌రెడ్డి, ఓఎస్డీ ప్రొఫెసర్ జితేందర్‌నాయక్, మేనేజ్‌మెంట్ విభాగం హెడ్ ప్రొఫెసర్ వై.జహంగీర్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ స్మిత సంబ్రాని తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆత్మన్యూనతా భావాన్ని వీడాలి


ట్యాబ్‌లతో బధిర విద్యార్థులు

అమీర్‌పేట్, డిసెంబర్ 30: వినికిడి లోపాలున్న విద్యార్థులు ఆత్మన్యూనతా భావాన్నివీడి ముందుకు దూసుకుపోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. సోమవారం బేగంపేట్‌లోని హోటల్ హరిత ప్లాజాలో నెట్‌వర్క్ ఆఫ్ పర్సన్స్ విత్ డిజేబులిటీస్ ఆర్గనైజేషన్(ఎన్‌పీడీవో) ఆధ్వర్యంలో సూర్యాపేట, మలక్‌పేట్, మల్లేపల్లిలోని బధిరుల పాఠశాలల్లో చదువుతున్న 60 మంది విద్యార్థులకు సైగల భాషతో కూడిన ఈ-ట్యాబ్‌లను వికలాంగులు, వయోధికుల సంక్షేమ శాఖ కమిషనర్ శైలజ, హైకోర్టు సీనియర్ న్యాయవాది రాపోలు భాస్కర్, డిజేబుల్డ్ ఫౌండేషన్ ట్రస్ట్ ప్రతినిధి డాక్టర్ విజయ్‌భాస్కర్ ముఖ్యఅతిథులుగా విచ్చేసి వారికి అందజేశారు. దివ్యాంగులపై జరుగుతున్న ఆకృత్యాలపై ప్రభుత్వం ప్రత్యేక న్యాయస్థానాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఫిన్ ఎన్‌జీవో ప్రధాన కార్యదర్శి బాలకృష్ణారెడ్డి, సూర్యాపేట సెర్డ్ ఎన్‌జీవో ప్రతినిధి మదనాచారి, మల్లేపల్లి సొలిడి ట్రస్ట్ దర్గ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణలో బేడ బుడగ జంగాలకు సముచిత స్థానం కల్పించాలి

**• బీజేహెచ్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు సిరిగిరి మన్నెం**


అభివాదం చేస్తున్న బేడ(బుడగ) జంగం హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు సిరిగిరి మన్నెం తదితరులు

చిక్కడపల్లి, డిసెంబర్ 30: ఎస్సీలను తక్షణమే ఎబీసీడీలు వర్గీకరించాలని, వర్గీకరణలో బేడ బుడగ జంగాలకు సముచిత స్థానం కల్పించాలి బేడ(బుడగ) జంగం హక్కుల పోరాట సమితి (బీజేహెచ్‌పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు సిరిగిరి మన్నెం ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. 23వ ఆవిర్భావ సభను సోమవార సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వ్యవస్థాపక అధ్యక్షుడు మన్నెం సిరిగిరి, జాతీయ అధ్యక్షుడు నర్సింహ, ఏపీ అధ్యక్షుడు ఎలమర్తి మధు, కర్నాటక అధ్యక్షుడు బీఎల్ అంజన్న, గౌరవ అధ్యక్షుడు గగనం మంతప్ప హాజరయ్యారు. మన్నెం మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ చేయకుండా ఎస్సీ కమిషన్ పేరట సీఎం రేవంత్‌రెడ్డి కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. బేడ బుడగ జంగాలకు ఐదు ఎకరాల సాగు భూమి ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ మేరకు అంబేద్కర్ భరోసా పథకం ద్వారా ప్రతి బుడుగ జంగాలకు రూ. 12 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాలకులు ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు తాము ఉద్యమిస్తామని హెచ్చరించారు. సమావేశంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



సికింద్రాబాద్ : సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నూతన క్యాలెండర్‌ను సోమవారం వారాసిగూడలోని సంఘం కార్యాలయంలో సీతాఫల్‌మండి కార్పొరేటర్ హేమ ఆవిష్కరించారు. నాయకులు మేకల సారంగపాణి, కే. నారాయణ, రాజేశ్వర్‌రావు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE I ADDL. FAMILY COURT AT : HYDERABAD**
**D.V.A. No. 159 OF 2023**

**Between:**
Smt. B.Viyayalakshmi ...Appellant / Petitioner
AND
B.Venkata Krishaiah ...Respondent / Respondent

To
B.Venkata Krishaiah, S/o. B.Narasimham, Aged About 53 Years, Occ: Private Employee, R/o. H.No. 6-1-363,302, Raghava Delux Apartments, Secunderbad.

Whereas the above named Appellant / Petitioner filed appeal is filed against the order Dated 08-03-2016 in DVC No. 68 of 2012, passed by the Hon'ble IV Metropolitan Magistrate At : Hyderabad and the same stands posted to 03-01-2025 at 10.30 AM for your appearance i.e., Respondent (B.Venkata Krishaiah) The Hon'ble I Addl. Family Court At : Hyderabad. You are hereby Directed by The Hon'ble I Addl. Family Court At : Hyderabad to appear either in person or through counsel with instructions if any on the said date and time mentioned above. Failing which the case will be heard and determine ex-parte.

//BY ORDER OF THE COURT/ /
**Sd/- M/s. H.SUDHAKAR RAO**
**Advocates & Associates**
Office: 6-3-352/2&3, Astral Heights, 6th Floor 6(B), Banjara Hills, Road No. 1, Hyderabad-34.
Date: 30-12-2024. Place: Hyderabad.

**IN THE COURT OF THE HON'BLE III ADDL. CHIEF JUDGE. CITY CIVIL COURT :: AT HYDERABAD**
**I.A.NO. 1656 OF 2024**
**IN**
**O.S.NO. 356 OF 2016**

**BETWEEN:**
M.V.S. Rayudu & others ...Petitioners / Plaintiffs
AND
M/s Jade Realtors and others ...Respondents / Defendants

To
1. B.Pramod Kumar Reddy, S/o. Late Ganga Reddy, 2. V.Muditha Reddy, D/o. Late Ganga Reddy, 3. R.Vijitha Reddy, D/o. Late Ganga Reddy, 4. M.Kamini Reddy, D/o. Late Ganga Reddy, 5. M.Shoba Reddy, D/o. Late Ganga Reddy (Above mentioned Respondents all are R/o. 3-5-926/13/1, Himayath Nagar, Hyderabad).

Please take notice in the above-mentioned IA No.1656 of 2024 for LR application of deceased defendant No. 3 in OS No. 356 of 2016 on the file of Hon'ble III Addl. Chief Judge, City Civil Courts at Hyderabad, the IA stands posted on 03-01-2025 for your appearance i.e., respondents / defendants No. 6 to 10 in the above IA as well as suit. You may either appear in person or through your Counsel / Advocate in the said Court at 10.30 a.m. In case if you fail to attend on the above-mentioned date, before the above Court the suit will be decided in your absence.

(BY ORDER OF THE COURT)
**SRIKANTH HARIHARAN,**
**Advocates**
#1-1-336/35, Vivek Nagar, Chikkadpally, Hyderabad-500 020.
Advocate Plaintiff